05ATP12_05ATP12.qxd 12-06-2025 PM 11:30 Page 1



## తాడిపత్రిని సందర్శించిన జలశక్తి అభియాన్ శాస్త్రవేత్త

**తాడిపత్రిటౌన్, జూన్ 12 ప్రభాతవార్త**



జె.సి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన జలశక్తి అభియాన్ విభాగం శాస్త్రవేత్త వైష్ణవి పరిహార్

తాడిపత్రిని గురువారం జలశక్తి అభియాన్ విభాగం శాస్త్రవేత్త వైష్ణవి పరిహార్‌తో పాటు సిడబ్ల్యుసి శాఖ ఇంజనీర్ బి.నాగరాజు సందర్శించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 6వ జాతీయ జల అవార్డు- 2024 నామినేషన్ కొరకు తాడిపత్రి పురపాలక సంఘం తరుపున దరఖాస్తు చేయడం జరిగింది. దాఖలు చేసిన నామినేషన్ వివరాలను ప్రామాణికంగా పరిశీలించేందుకు వారు తాడిపత్రి పట్టణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, లిక్విడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్, మంచినీటి సరఫరా, మొక్కలు నాటడం, తదితర అంశాలపై వివిధ ప్రాంతాల్లో పర్యవేక్షించారు. అనంతరం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిని కలిసి పట్టణంలో చేపడుతున్న జల పరిరక్షణ చర్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ సన్నితేజ, అసిస్టెంట్ ఇంజనీర్ ఏకనాథ్ పాల్గొన్నారు.

## రుద్రభూమి అభివృద్ధిపై సమావేశం



సమావేశమైన జె.సి

**తాడిపత్రిటౌన్, జూన్ 12 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద వున్న రుద్రభూమి అభివృద్ధిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో రుద్రభూమిని అభివృద్ధి చేద్దామన్నారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, పురోహితులు, పట్టణ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని రుద్రభూమి అభివృద్ధిపై పలు సూచనలు సలహాలు స్వీకరించారు. హిందువులందరికీ ఉపయోగపడే రుద్రభూమిని ప్రజల సలహాలు సూచనల మేరకు అభివృద్ధి చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తాడిపత్రి అభివృద్ధి తన లక్ష్యమని, దీనికి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని జె.సి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాధాకృష్ణ, రంగనాథ్‌రెడ్డి, గంగాధర్, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు సంబరాలు

**యల్లనూరు, జూన్ 12 ప్రభాతవార్త**



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం మండల కన్వీనర్ దొడ్లో రామాంజి నేయులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం పథకం కింద ప్రతి పిల్లవానికి 15 వేలు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం కాలంలోనే ప్రజలకు చేరవేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు చంద్రశేఖర్‌నాయుడు, రామకృష్ణారెడ్డి, ప్రసాద్, సదాశివారెడ్డి, పాపా నాయుడు, జనసేన మండల కన్వీనర్ శ్రీరాములు, వీరభూషణ్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు పంపిణీ



విద్యార్థికి విద్యామిత్ర కిట్టును అందచేస్తున్న దృశ్యం

**యల్లనూరు, జూన్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఎంఇఒ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి గంగాదేవి, జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ప్రయోజకులు కావాలని, మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని, ఉపాధ్యాయులు, తల్లితండ్రులకు, ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రత్నమ్మ, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మెన్ ఆనంద్ పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న అధికారులు

**యాడికి, జూన్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశ భవనంలో గురువారం అధికారుల ఆధ్వర్యంలో అంగన్‌వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ముందుగా సిడిపిఓ సాజిదాబేగం, తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డిలు చదువులతల్లి శ్రీసరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వీర్రాజు, మండల విద్యాధికారి కాశెప్ప, సూపర్‌వైజర్ విజయకుమారి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముస్తఫా షా ఖాదర్‌వలీ ఉరుసు

**యాడికి, జూన్ 12 ప్రభాతవార్త**

మండలంలోని జామియా మసీదు సమీపంలో వెలసిన ముస్తఫా షా ఖాదర్‌వలీ స్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమం గురువారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్వామివారి గంధం, చాదర్‌ను గురువారం దర్గా వీధిలో షెక్షావలి ఆధ్వర్యంలో భక్తులు పురవీధుల గుండా ఊరేగించారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు



విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జూన్ 12 ప్రభాతవార్త**

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గొర్తి వెంకటస్వామి అన్నారు. బడులు తెరిచిన తొలి రోజే విద్యార్థుల చేతికి "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర" కిట్‌లు అందించామన్నారు. గురువారం కక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ అధ్యక్షత ఊహించగా, కక్కలపల్లి సర్పంచ్ కృష్ణయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ టి. అనిలా, ఎంపిటిసి కె. ఓబులేసు, ఎస్ఎంసి సభ్యులు బి. శివశంకర్, పేరెంట్స్ టి. బొమ్మయ్య, సుధాకర్, గ్రామ పెద్ద బయ్యప్ప, టీచర్స్ వి. అలివేలమ్మ, సిఎస్ విక్టోరియా, వై. సుశీల, సౌజన్య, మాజీ సర్పంచ్ పి. శంకర, పూజారి కొండన్న, పి. సుధాకర్, మధు, వన్నూరప్ప, నాగేంద్ర, ప్రకాష్, పలమారి శీన, తిరుమల, జూటూరు ప్రకాష్, ప్రసాద్ హాజరై విద్యార్థులకు ఇట్లు పంపిణీ చేశారు. హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ మాట్లాడుతూ, ఈ కిట్ ద్వారా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, బూట్లు.. ఇలా ఎన్నో అందుతాయన్నారు. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి అవసరమైన పాఠ్య పుస్తకాలు (టెక్స్ట్ బుక్స్) కూడా ఉంటాయన్నారు. అలాగే వర్క్ బుక్స్, నోట్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కూడా ఇస్తామన్నారు. ఒకటో తరగతి పిల్లల కోసం బొమ్మలతో కూడిన డిక్షనరీని ప్రత్యేకంగా తయారు చేశారని చెప్పారు. ఈ నెల 20న తల్లిదండ్రుల, ఉపాధ్యాయ కమిటీ సమావేశం నాటికి పిల్లలందరికీ ఈ కిట్‌లు అందజేస్తామన్నారు. కొత్తరంగులతో యూనిఫాంలను అందిస్తున్నారని చెప్పారు. ఆరో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ ఇంగ్లీష్ తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇస్తారని, మైనారిటీ భాషలు మాట్లాడే విద్యార్థుల కోసం ఇంగ్లీష్‌తో పాటు వారి మాతృభాషలో డిక్షనరీలు ఇస్తారని వివరించారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యంతో విజిలెన్స్ అధికారులు

**అనంతపురం వైద్యం జూన్ 12 ప్రభాతవార్త**

అక్రమంగా నిల్వ ఉంచిన 750 కేజీల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని రీజినల్ విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు బత్తలపల్లి గ్రామం బృందావన కాలనీలోని నివాసం ఉంటున్న మల్లికార్జున నాయక్ తన ఇంటిలో బియ్యం అక్రమ రవాణా కోసం వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని నిలువ చేశారని సమాచారంతో తనిఖీలు నిర్వహించగా రేషన్ బియ్యం గుర్తించి అతనిపై కేసు నమోదు చేశామని విజిలెన్స్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో బత్తలపల్లి సి ఎస్ డి టి రామకృష్ణ, విజిలెన్స్ ఎస్సై శ్రీ గోపాలుడు, రీజినల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ రవీంద్రనాథ్, విఆర్ఓ చెన్నకేశవ ప్రసాద్ పాల్గొన్నారు.

## మా పిల్లల్ని బడి లేక పనులకు పంపుతున్నాం

### - ఎంబీ పల్లి గ్రామంలో పునః ప్రారంభించాలి

**రాప్తాడు, జూన్ 12 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

మా గ్రామంలో బడిలేక పిల్లల్ని పనులకు పంపుతున్నాం అంటూ పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 3,4,5 తరగతులను పునః ప్రారంభించాలని ఎంబీ పల్లి గ్రామస్తులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు గురువారం లేఖ ద్వారా విన్నవించుకున్నారు. తమ గ్రామంలోని 3,4,5 తరగతులు గల పాఠశాలను ఆలమూరు పాఠశాలలో విలీనం చేశారు. తమ గ్రామానికి బస్సు, ఆటో రవాణా సౌకర్యం కూడా లేనందువల్ల పిల్లల్ని పాఠశాలలకు పంపించలేక పనులకు పంపే దుస్థితి దాపరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకొని ఎంబీ పల్లిలో పాఠశాలను పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వృద్ధాశ్రమం వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి

**అమడగూరు, జూన్ 12 ప్రభాతవార్త**

మండలంలోని గాజులపల్లి సమీపంలో వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం 5వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమంలోని వృద్ధులు, పలువురు ప్రముఖులు సమక్షంలో 5వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, దాతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం గత 5 సంవత్సరాల నుండి అందరి సహకారంతో దిగ్విజయంగా కొనసాగుతోందని, వృద్ధాశ్రమం స్థాపించి 5 వసంతాలు పూర్తి చేసుకుని వృద్ధులకు ఎప్పటికప్పుడు ఏలోటు లేకుండా తన సొంత కుటుంబం లాగా భావించి సేవలు అందిస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి వారు శుభాభివందనాలు తెలియచేశారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి ఎప్పటికప్పుడు ప్రోత్సాహం, సహాయం అందించి ముందుకు నడిపిస్తున్న ప్రతి ఒక్క దాతలకు, ప్రముఖులకు, మండల పాత్రికేయులు, కుటుంబ సభ్యులకు శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె పేర్కొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



చిన్నారులచేత అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూన్ 12 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులచేత శాస్త్రోత్తకంగా అక్షరాభ్యాసం చేయించి పిల్లలు చదువులో ముందుండి రాణించాలని ఆ సరస్వతిదేవిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సిఎం, డిప్యూటి సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**తనకల్లు, జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండలంలోని కొక్కంటి క్రాస్‌లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు బాణసంచా పేల్చి, కేక్‌నకట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 4 వేల రూపాయలు పెన్షన్, రైతుకు సబ్సిడీ డ్రిప్పులు, డిఎస్‌సి, సంవత్సరానికి మూడు సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు వుంటే ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు అందిస్తుండడం, ఇళ్లు కట్టుకోవడానికి ఉచిత ఇసక విధానము అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు గోవిందు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్. ఆసుపత్రి డెవలప్‌మెంట్ డైరెక్టర్ సోం పాలెం నాగభూషణం, జనసేన మండల కన్వీనర్ కెవి రమణ, సీనియర్ నాయకులు మల్లెపూల రవి, శ్రీధర్‌రెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ వెంకటరమణ, సిజి ప్రాజెక్ట్ చైర్మన్ రామ్మోహన్, బిసి కన్వీనర్ కోరే మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పులిమహేష్, వేణుగోపాల్, చిన్న, కృష్ణ, రవి, పూజారి కిష్టన్న, పిజి కిష్టప్ప, గజేంద్రనాయక్, మహబూబ్‌బాష, శ్రీనివాస్‌నాయక్, ప్రసాద్, మెడికల్ స్టోర్ షబ్బీర్, గుజిరి మస్తాన్, ఆంజనేయరెడ్డి, బంగారుపల్లి అంజి, వెంకటేష్, జమ్ము రామచంద్ర, పూల రమేష్, గొందిపల్లి ఆదినారాయణ, చంద్ర, గంగులప్ప, నరసింహులు, శంకరప్ప, పుల్లప్పలతో పాటు పెద్దఎత్తున తెదేపా, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువపై కల్వర్టును నిర్మించండి



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

**తనకల్లు, జూన్ 12 ప్రభాతవార్త**

మండలంలోని మబ్బువారిపల్లి సమీపంలోని హంద్రీ నీవా కాలువపై కల్వర్టును నిర్మించాలని వైసిపి మండల కన్వీనర్ అశోకవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హంద్రీనీవా కాలువ ఇంజనీర్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మబ్బువారిపల్లి సమీపంలో పొలాలకు వెళ్లాలంటే కల్వర్టు లేక దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి పొలాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. అందువల్ల కల్వర్టు నిర్మిస్తే గుట్టలకు గొర్రెలు, మేకలు, ఆవులు మేతకు వెళ్లడానికి అనుకూలంగా వుంటుందన్నారు. కల్వర్టు నిర్మించని ఎడల ధర్నాలు చేపట్టి కాలువ పనులను అడ్డుకుంటామని గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ ముగ్గు అశోక్‌వర్ధన్‌రెడ్డి, నీరజమ్మ, శ్రీనివాసులు, కిష్టప్ప, దొడ్డమ్మ, నరసింహులు, రామలక్ష్మి, తిమ్మన్న, రమణారెడ్డి, శకుంతల, భానుప్రకాష్, ఆదెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్ర వేత్త మాధవి

**కదిరి, జూన్ 12 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండల పరిధిలోని పట్నం గ్రామంలో ఐసిఆర్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో వికాసత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెవికె రెడ్డి పల్లి శాస్త్ర వేత్త జిటి మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. భూసార పరీక్ష పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఐసిహెచ్-5 విత్తనంలో ఒక్కొక్క గ్రామంలో ఇద్దరు రైతులకు ఉచితంగా పంపిణీ చేసి అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి శాస్త్ర వేత్తతోపాటు గ్రామ సర్పంచు వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సుస్థిర పాలన సాధ్యం



వేడుకల్లో పాల్గొన్న నేతలు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో గురువారం పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరాభివృద్ధి అంటే ఏంటో ఏడాదిలోపు ఎమ్మెల్యే దగ్గుపాటి చూపించారన్నారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. సమర్థవంతుడు సిఎంగా వుంటే పాలన ఎలా వుంటుందో ఏడాదిలో చూశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని పింఛన్లు పెంపు, డిఎస్‌సి పోస్టులు, అమ్మకి వందనం అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నారని, డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని నాయకులు పేర్కొన్నారు.

## హత్యకు గురైన రెడ్డి వారి కోనయ్య సంఘటనలో ఐదు మంది నిందితులు అరెస్టు రిమాండ్

**అనంతపురం రూరల్ జూన్ 12 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాజనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ సమీపంలో నివసించే రెడ్డివారి కోనయ్య భూతగాదాల విషయంలో సమీప బంధువులు అయినా పార్లపల్లి గంగాధర్, పార్నపల్లి రాజమ్మ, పార్నపల్లి లక్ష్మీ ప్రసాద్, పార్నపల్లి నాగసాయి, రాము లు మంగళవారం క్రిందికి తోసి మీద పడి హత్య చేయడం జరిగింది. రెడ్డివారి కోనయ్య మృతికి సంబంధించిన సంఘటనలో పై ఐదుగురిని రూరల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రాచానపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 95 లో 5.32 సెంట్లు గల భూమి జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నాగరాజు చెల్లెలు లలితమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని గత మంగళవారం ఉదయం 11 15 నిమిషాలకు పై సర్వే నెంబర్లో గల భూమిని హద్దులు ఏర్పాటు నిమిత్తమై మా చెల్లెలు లలితమ్మ మా తండ్రి రెడ్డివారి కోనయ్య లు కొలతలు వేస్తుండగా స్థలం మాదంటూ అక్రమంగా దౌర్జన్యంగా పార్నపల్లి గంగాధర్, భార్య పార్నపల్లి రాజమ్మ, ఇద్దరు కొడుకులు పార్నపల్లి లక్ష్మీప్రసాద్, పార్నపల్లి నాగసాయి, బావమరిది రాము లు ముకుముడిగా మా చెల్లెలు శివమ్మ, మా తండ్రి రెడ్డివారి కోనయ్య (83) లపై తీవ్రంగా దాడి చేయడంతో మా తండ్రి రెడ్డి వారి కోనయ్య అక్కడే మృతి చెందాడని కుమారుడు జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తీవ్ర ఆవేదనతో కంటతడి పెట్టాడు. మా తండ్రి రెడ్డి వారి కోనయ్యను చంపిన పార్నపల్లి గంగాధర్ కుటుంబ సభ్యులను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రూరల్ పోలీసులు మాట్లాడుతూ రెడ్డివారి కోనయ్యను సమీప బంధువులు పార్నపల్లి గంగాధర్, పార్నపల్లి రాజమ్మ, పార్నపల్లి నాగసాయి, పార్నపల్లి లక్ష్మీప్రసాద్, రాములు భూ విషయంలో దాడి చేసి హత్య చేశారని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో వారి ఫిర్యాదు మేరకు రెడ్డివారి కోనయ్య మృతికి సంబంధించిన సంఘ టనలో పై 5 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

## నగరాలు పట్టణాలకు విస్తరిస్తున్న రాపిడో సేవలు

**అనంతపురం కల్చరల్, జూన్ 12 ప్రభాతవార్త**

ప్రముఖ రైడ్ హైలింగ్ ప్లాట్ఫారమ్ అయిన రాపిడో ఆంధ్రప్రదేశ్ తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. పట్టణాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్లో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ తుది మైల రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్ఫారమ్ తన స్థానాన్ని మరింత బలపరిచింది.

## ఏడాది పాలన.. ప్రజలకు చేరువ...



నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**తలుపుల, జూన్ 12, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా బస్టాండ్ మూడు రోడ్ల కూడలి వద్ద మండల కన్వీనర్ ముబారక్, కో కన్వీనర్ రాజారెడ్డి, కార్యదర్శులు జయచంద్ర, శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలో సంక్షేమం.... అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, సూపర్ సిక్స్ హామీలు దిశగా అడుగులు వేస్తోందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి చెప్పిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశారన్నారు. అన్న క్యాంటీన్లు, ఉచిత మూడు గ్యాస సిలిండర్లు హామీలు కార్యరూపం దాల్చాయన్నారు. మిగిలిన హామీలను త్వరలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఫ్రీ బస్సు అమలు దిశగా అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం అరాచక పాలన నుంచి బయటపడి స్వేచ్ఛ వచ్చిందన్నారు. అమరావతి పనుల్లో కదలిక, పోలవరం ప్రాజెక్టు పనులు ఒక దరికి చేరాయి అన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు ఒక బ్రాండ్ ఇమేజ్ అని, దాంతో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఉన్న ఇమేజ్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకు వెళ్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేని పెన్షన్‌ను 3వేల నుంచి 4 వేలకు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఓబుల్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, రఘునాథరెడ్డి, గంగరాజు, కిష్టా, అజంతుల్లా, పార్థసారథి, గౌస్ మోదిన్, గోపాల్, రత్నమయ్య తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 11 యేళ్లు ఎన్డీయే పాలన బిజేపి సంబరాలు

**ఓబుళదేవరచెరువు, జూన్ 12, ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న బిజేపి నాయకులు

ప్రధాని నరేంద్రమోదీ సారధ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో 11 సంవత్సరాల పరిపాలనను దిగ్విజయంగా పూర్తి చేసినందుకు బిజేపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ కన్వీనర్ ఇడగుట్ట వీరాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ కూడలిలో కేక్ కోసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోది సారధ్యంలో 11 యేళ్ల పాలన అప్రతిహతంగా కొనసాగిందన్నారు. ఎన్డీయే పాలనలో దేశం అభివృద్ధిలో ప్రపంచంలోనే మూడవ స్థానాకి ఎగబాకిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎనో ్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. దేశ రక్షణ, సుస్థిర పాలన ఒక్క ఎన్డీయేతోనే సాధ్యం అన్నారు. అంతకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, మేకల వెంకటరమణ, కిష్టప్ప, సురేష్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## అదర్శవంతమైన పాలన అందించండి



ఎంపిడీఓను సన్మానిస్తున్న బిజేపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూన్ 12, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్ యం, ఇతర కనీస అవసరాలపై ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆదర్శవంతమైన పాలనను అందించాలని బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుతోట హరిక్రిష్ణ ఎంపీడిఓ శివరామ్‌ప్రసాద్‌రెడ్డిని కోరారు. ఎంపీడిఓ శివరామ్‌ప్రసాద్‌రెడిగా పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం ఎంపీడిఓ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసి పూలమాలలు, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. వర్షాల కాలం ప్రారంభమవుతున్న తరుణంలో రోగాలు ప్రబలే అస్కారం ఉందన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలియచేసినట్లు హరిక్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా యువమోర్చా కార్యదర్శి నరేష్‌బాబు, లీలావతి, వెంకటలక్ష్మి, వెంకటేష్, సతీష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 12-06-2025 PM 11:00 Page 1



## కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై టీడీపీ సంబరాలు

**- పట్టణంలో భారీ ర్యాలీ, ప్రధాన కూడళిలో కేట్ కటింగ్**



ఉరవకొండ పట్టణంలో జరిగిన ర్యాలీ

ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త

రా ష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక కవితా హోటల్ కూడళిలో భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ



ప్రధాన కూడలిలో కేట్ కట్‌చేసి సంబరాలు జరుపుకొంటున్న టీడీపీ శ్రేణులు

సందర్బంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడి అనుభజ్ఞులైన నారా చంద్రబాబునాయుడి నాయకత్వం మీద నమ్మకంతో కూటమిలోని తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చారిత్రాత్మకమైన విజయం అందించా రన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలైన రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లు, దీపం-2 పథకం కింద ఏడాదికి 3 ఉచితంగా వంట గ్యాస్ సిలెండర్లు, ఎన్టీఆర్ భరోసా కింద దేశంలోనే ఎక్కడాలేని విధంగా నెలకు 4వేల రూపాయలు పింఛన్, మత్స్యకారులకు భృతి 20వేల రూపాయలకు పెంపు, పి-4 కార్యక్రమం ద్వారా పేదరికం నుండి విముక్తి, 90శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు, 16,347 ఉపాధ్యా య పోస్టుల భర్తీకు మెగా డిఎస్సీ నిర్వహణ లాంటివి ఎన్నో అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని ఏడాదిలోనే 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాదినేని రామాంజినేయులు, రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, సి.నాగేశ్వరరావు. వేల్పుల శ్రీనివాసులు, పి.రాజేష్, బి.సి.మారెన్న, యేళ్ల తిమ్మప్ప, ఎం.రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, సుంకన్న, వరప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, పల్లా హరి, శ్రీనివాసులు, ప్రభాకర్, నరసింహులు, ప్రతాప్, శంకర సుదర్శన్, పల్లా నరసింహులు, ఈడిగ విశ్వనాథ్, నిమ్మల ప్రసాద్, తాజుద్దీన్, పెద్దన్న, చంద్రశేఖర్, వీరేష్, రఘు, రఫీక్, జమీల్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని అబాసుపాలు చేయడానికే వైసిపి కుట్రలు పన్నుతోంది



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రామగిరి, జూన్ 12 ప్రభాతవార్త

ఏడు గుర్రాలపల్లి గ్రామంలో దళిత మైనర్‌బాలికపై జరిగిన అత్యాచార ఘటనను మాజీ ఎమ్మెల్యే, తాము ముక్తకంఠంతో ఖండించి నింధితులు ఏ పార్టీ వారైనా కఠినంగా శిక్షించాలని కోరామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పేరూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని అబాసుపాలు చేయడానికి తన స్వార్థ రాజకీయం కోసం కుట్రలు పన్నుతున్నారని మండి పడ్డారు. బాధిత కుటుంబం లేదు, అక్కడికి వెళ్లి ఏం చేయాలనుకున్నారని ప్రశ్నించారు. తరచూ బాధిత కుటుంబం గురించి ఏవేవో మాట్లాడుతున్నావ్ మీ రాజకీయ స్వార్థం కోసం మీ తోటి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసేలా పని చేస్తున్నావ్, గురువారం తాము విజయోత్సవ ర్యాలీ జరుపుకుంటున్నామని తెలిసి కూడా మీ అల్లరి మూకలను మార్యాలీ నిర్వహిస్తున్న ప్రాంతానికి పంపారంటే గొడవలు జరగడానికే కాదా అని వారు ప్రశ్నించారు. ఇంకా ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నావని పోలీసులు అనుమతులు ఇవ్వకున్నా మీరు మొండిగా వస్తున్నారంటే దానికి అర్థం ఏమిటని, టీవీల్లో, పత్రికల్లో ఫోటోలకు ఫోజులిచ్చి తాము ఉద్ధరిస్తున్నారని నాటకాలు చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నాయన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఏమి అభివృద్ధి చేశారో తెలియజేయాలని ప్రశ్నించారు. ఇలాగే నీవు గొడవలు సృష్టిస్తూ వస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. మీరు ఏం చేసినా బడుగు బలహీన వర్గాలు ఎప్పుడు టిడిపి వెంటనే ఉంటాయని మిమ్మలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, పరందామయాదవ్, సుధాకర్, మారుతి ప్రసాద్, లక్ష్మినారాయణరెడ్డి, శ్రీధర్, ఎ స్సీ సెల్ సుబ్బరాయుడు, పోతన్న, మాదన్న, చిత్తరంజన్, వడ్డిసుబ్బు, శీన, గంగాధర, రామాంజినేయుల, వెంకటేష్, ముత్యాలప్ప పాల్గొన్నారు.

## ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు



కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

రామగిరి, జూన్ 12 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం రామగిరిమండలం పేరూరులోశాసన సభ్యురాలు పరిటాల సునీత ఆదేశాలమేరకు కూటమినాయకులు గురువారం తెలుగు దేశం ప్రజా పాలనకు నాంది పలికిన శుభదినం సందర్బంగా మండల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు రామూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, పరందామా యాదవ్, కన్వీనర్ సుధాకర్, మారుతీ, శ్రీధర్ నాయుడు, బ్రహ్మ, పేరూరు నాయకులు, తదితర ముఖ్య నాయకులు వివిధ అనుబంధ కమిటీ నాయకులు, యువత పాల్గొని సంబరాలను ఘనంగా చేసుకున్నారు. జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం "కూటమి" ప్రభుత్వం వర్ధిల్లాలి పరిటాల సునీతమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## విద్యార్థులకు పుస్తకాల కిట్లు పంపిణీ

అగళి, జూన్ 12 ప్రభాతవార్త



కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచు నరసింహమూర్తి

విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు కిట్లను మండలంలోని అన్ని పాఠశాలల్లో పంపిణీ చేశారు. సర్వేపల్లి రాధకృష్ణ విద్యార్థి కిట్లను విద్యా కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ప్రధానోపాధ్యాయుల తో కలిసి పంపిణీ చేశారు. పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులు, బూట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు.



కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ఆదర్శ పాఠశాల సర్పంచు జాఫర్, శ్రీనివాస్ ఆచార్, పూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతరాజు, విద్యా కమిటీ చైర్మన్ నాగభూషణ, రామనపల్లి డీలర్ రవికుమార్, డీలర్ శివప్ప, జుంజన్న, రంగనాథ్, శ్రీనివాస్ తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ విజయోత్సవ ర్యాలీ

**- ఏడాదిలోనే ఎంతో సంక్షేమ, అభివృద్ధి చేశాం - జడ్పీటీసి, కన్వీనర్**

అగళి, జూన్ 12 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి

తెలుగుదేశం పార్టీతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రమైన అగళిలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి



ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగుదేశం, కూటమి నేతలు

పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను ఒకరికొకరు పంపిణీ చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు విజయోత్సవర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం అధికారంలోకివచ్చిన వెంటనే వృద్దులు,వికలాంగులకు రూ.1000 పెంచామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ 4వేల రూపాయల పె న్షన్ అందించడం లేదని జడ్పీటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి అన్నారు. వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో విద్యార్థుల రీ యెంబర్స్ మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వారి కాతాల్లో వేశామన్నారు. మడకశిర నియోజకవర్గంలోనే మందుగుండు తయారు చేసే పరిశ్రమ, సోలార్‌విద్యుత్ పరిశ్రమఏర్పాటు, రత్నగిరి,రాళ్లపల్లికి రిజర్వాయర్ల మంజూరు లాంటివి చేయడంతోపాటు మూడు సిలెండర్లకు సబ్సిడి వారి ఖాతాల్లో వేయడం, తల్లికి వందనంలో ఒక్కొ విద్యార్థికి 15వేలు ఖాతాల్లో వేయడం మొదలు పెట్టామని, సూపర్‌సిక్స్‌ను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, వైఎస్ఆర్‌సిపి విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చంద్రబాబు విజనరి, పవన్ కళ్యాణ్‌లాంటి క్రమశిక్షణ కలిగిన జనసేన అని, ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో రాష్ట్రం పురోభాభివృద్ది చెందుతోందన్నా రు. ఇటువంటి కార్యక్రమాలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు బసవరాజు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎంఆర్ శివరాములు, శిల్ప కెంచు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, జయరామ్, డీలర్ రాజు, బసవరాజు, నరసింహప్ప, మల్లేష్, గురునాథ్, రాజ్‌గోపాల్, రాజు, నరసింహమూర్తి, సర్పంచు నరసింహమూర్తి, సక్రప్ప, రఘు, మాజీ ఎంపిపిలు, ఆయకట్టు సంఘం అధ్యక్షులు, బిజెపి మండల అధ్యక్షురాలు విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో 40.6 మిల్లీ మీటర్ల భారీ వర్షం

**- నిండిన వివిధ చెరువులు, పొంగి పొర్లిన వాగులు, వంకలు**

**- పంటల సాగుకు అనుకూలమని హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో బుధవారం రాత్రి మోదలు గురువారం ఉదయం వరకు కురిసిన వర్షం 40.6 మిల్లీమీటర్లుగా నమోదైంది. చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం ఆపై బలపడి రాత్రంతా కురవడంతో ఉరవ



ఉరవకొండ శివార్లలో వంక పారుతున్న దృశ్యం

కొండ ప్రాంతంలో వాగులు, వంకలు పొంగి పోర్లాయి. బూదగవి చెరువు ఇదివరకే కురిసిన వర్షాలకు పూర్తీగా నిండిపోగా నీరు నిలబడే అవకాశం లేక కొన్ని



రాయంపల్లి లేఅవుట్‌లోని జగనన్న కాలనీలో రంధ్రాలు పడిన మట్టి రోడ్డు

గంటలపాటు మరువ పారింది. కొత్తగా ఏర్పాటైన రాయంపల్లి రోడ్డులోని జగనన్న కాలనీల్లో మట్టిరోడ్లు కోతకు గురయ్యాయి. కాగా వర్షం కురుస్తున్నంతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరుసగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ఎక్కడ పడితే అక్కడ నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి అధికమవుతోంది. కాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ పంటల సాగుకు ఎంతో ఉపయోగకరమని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మూడు రోజుల వ్యవధిలో కురిసిన రెండు వర్షాలతో వేరుశెనగ విత్తనం పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

## మున్సిపల్ ఇంజనీర్‌గా ఇంతియాజ్ అలీ



ఎంఇగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఇంతియాజ్ అలీ

గుంతకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

గుంతకల్లు మున్సిపల్ ఇంజనీర్‌గా జి.ఇంతియాజ్ అలీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆదోనిలో పనిచేస్తున్న ఆయన ఇక్కడికి రాగా, ఇక్కడ ఎంఇగా పనిచేస్తున్న లీలాకృష్ణప్రసాద్‌ను ప్రభుత్వం కర్నూల్ కార్పోరేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ అలీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## కేజీబీవీ టైప్ 4 హాస్టల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

బత్తలపల్లి, జూన్ 12 ప్రభాతవార్త

బత్తలపల్లి లోని కేజీబీవీ టైప్ 4 హాస్టల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని 2025 26 సంవత్సరానికి కెజిబివి టైప్ 4 గర్ల్స్ హాస్టల్ పాఠశాలలు ప్రారంబించాలని సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష అధికారి దేవరాజ్ సోమవారం ప్రకటన విడుదల చేశారన్నారు. బత్తలపల్లి బాలికోన్నత పాఠశాలలోని కేజీబీవీ టైప్ 4 హాస్టల్లో 9, 10, 11, 12 తరగతుల బాలికలకు మాత్రమే ప్రవేశము కల్పించనున్నట్లు తెలిపారు. జూన్ 30వ తేది ప్రవేశాలకు చివరి తేది అన్నారు. బత్తలవల్ల బాలోన్నత పాఠశాలలోని కేజీబీవీ టైప్ 4 హాస్టల్లో అడ్మిషన్ల కోసం 9, 10, 11, 12 తరగతుల విద్యార్థినులు మాత్రమే దరకాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధి కారిని సంప్రదించాలన్నారు. తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థినులకు, వార్షిక కుటుంభ ఆదాయం రూ. 1,44,000ల లోపు కలవారికి ప్రవేశాలలో ప్రా ధాన్యత కల్పిస్తామన్నారు.

## సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ ప్రారంభం



విత్తన వేరుశనగను పంపిణి చేస్తున్న టిడిపి నాయకులు

బత్తలపల్లి,జూన్ 12 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేసే రైతాంగానికి ప్రభుత్వం సరఫరా చేసే సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీని వ్యవసాయ అధికారులు, టిడిపి నాయకులు కలసి ప్రారంభించారు. గురువారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని రైతుసేవా కేంద్రంలో పలువురు రైతులకు మేలు రకం కే సిక్స్ విత్తన కాయలను టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారని వేరుశనగ సాగు చేయదలచిన రైతులందరూ విత్తన వేరుశనగను తీసుకువెళ్లి వేరుశనగ సాగు చేయాలని సూచించారు. 30 కేజీలు బస్తా రూ,1674 సబ్సిడీ ధరతో పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి పేర్కొన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం తీసుకెళ్ళి ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మండలానికి 1500 క్వింటాళ్లు విత్తన వేరుశనగ కేటాయించగా ఇప్పటికే వెయ్యి క్వింటాళ్ల విత్తన వేరుశనగ ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, ఎంపీఈవోలు హరిప్రియ, హసీనా,తెలుగుదేశం నాయకులు జూబ్లీహిల్స్ నాయకుడు పళ్ళపోతల శ్రీరాములు,నెట్టెం అశోక్, మాల్యవంతం సర్పంచ్ కుంటాల రాము,పాముల హరి,గుండు సాబ్,గోగుల రాజు,బోయపాటి అప్పస్వామి, మాల్యవంతం బాబు,రవీంద్ర రెడ్డి,సాకే కృష్ణయ్య,సాకే రాజగోపాల్, బాలకృష్ణ,దురగమప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాల పరిశీలన



పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం జూన్ 12 ప్రభాతవార్త

అమరాపురం మండలం కేంద్రంలోని స్థానిక ఎస్సీ బాలుర , బాలికల వసతి గృహాలను అమరాపురం మండల జడ్పీటిసి స్వారక్కఖి నరసింహమూర్తి,మరియు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బిటి చెన్నప్ప లు సందర్శించారు. ముఖ్యంగా గురువారం పాఠశాల లు ప్రారంభమైన సందర్బంగా స్థానిక వసతి గృహాల్లో విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా వసతిగృహంలో సదుపాయాలు, వసతుల గురించి, భవనముల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ మాధవి తో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఆమెకు సూచించారు.

## ఉపాధి హామీ ఎపిఓగా బాధ్యతలు స్వీకరించిన శివన్న

అమరాపురం జూన్ 12 ప్రభాతవార్త



ఏపీవోగా బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం ఎంపీడీవో కార్యాలయం నందు ఏపీవోగా శివన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి గ్రామంలోనూ అమలు చేయడంతో పాటు కూలీలకు మరియు రైతులకు ఉపాధి పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తామన్నారు. కూలీలకు రావలసిన బిల్లులను సత్వరమే అందించి న్యాయం చేస్తామన్నారు. అనంతరం ఏపీవో శివన్నకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ, శుకూర్, ఫీల్డ్ అసిస్టెంట్లు రవికుమార్ గౌడ రంగప్ప,యర్రగుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యామిత్ర కిట్లు పంపిణీ




విద్యామిత్ర కిట్లను పంపిణీ చేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం విద్యామిత్ర కిట్లను టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 93పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్త కాలు, డిక్షనరీలు, బెల్టుతో కూడిన కిట్లను అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకురావడం జరుగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానమేరకు తల్లికివందనం కింద 15వేల రూపాయల ను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అలాగే 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్‌గా గుర్తించి 20 వేల రూపాయలు ప్రోత్సాహకంగా అందచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, గుమ్మనూరువెంకటేష్, మాజీకౌన్సిలర్‌అంజి, పాల మల్లికార్జున, రంగన్న, సప్లయర్స్ హనుమంతు, ఫజులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు కూటమి ప్రభుత్వం

వజ్రకరూరు జూన్ 12 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

అభివృద్ధికి మారుపేరు కూటమి ప్రభుత్వమని తేర్లకు దేశం పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు అన్నారు. కూటమి ప్రభుత్వం కొలివితీరి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన, బిజెపి పార్టీలతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలునిర్వహించారు. చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా నినాదాలు కార్యకర్తలు నాయకులు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయ్యలోపే సూపర్ సిక్స్ లోనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. 16 వేలకు పైగా మెగా డీఎస్సీ పోస్టను వదిలి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నా రు. ఎన్నికల హామీలలో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తోంది అన్నారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చంద్రబాబు నాయుడుని నడిపిస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు రాష్ట్ర అభివృద్ధి చెందకుండా కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండయ్య మండల నాయకులు నాగేంద్ర మోహన్ రావ్, వన్నూరు స్వామి మండి ఎర్రి స్వామి, సర్పంచ్ సుదీప్, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి సుధాకర్, జనసేన మండలాధ్యక్షుడు అర్చనాల చెన్నకేశవ్, తిమ్మప్ప ఈశ్వరయ్య సదానంద వడ్డే శ్రీరాములు టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు

గోరంట్ల, జూన్ 12 ప్రభాతవార్త



వేరుశనగ బస్తాలను పంపిణీ చేస్తున్న దృశ్యం.

పట్టణంలోని వ్యవసాయ శాఖ గోడౌన్ వద్ద రైతులకు ప్రభుత్వం మంజూరు చేసే సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను మండల తెలుగు దేశం పార్టీ నాయకుల చేతులు మీదుగా గురువారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మునికృష్ణతో పాటు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, నిమ్మల శ్రీధర్, ఉత్తమరెడ్డి, సుబ్బారెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, మేకల జయరాం, గిరిధర్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, బెల్లాలచెరువు చంద్ర, గుమ్మయ్యగారిపల్లి హరి, వృషభ దేవుడు, ఆగిసం నాగరాజు, పాలసముద్రం మనోహర, అజంతుల్లా తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు సబ్సిడీ రూపంలో మంజూరు చేసిన వేరుశనగ బస్తాలను టిడిపి నాయకులు, అధికారుల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రామచంద్ర, మహేంద్ర, బండ మహేష్, మల్లాపల్లి పెయ్యాల వెంకటరెడ్డి, వాల్మీకి సోమశేఖర్, నాగమణి, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, డీలర్ రమేష్, రోహిత్, మల్లేష్, జనసేన నాయకులు వెంకటేష్, జిల్లా కార్యదర్శి సురేష్, కన్నారెడ్డి, బొబ్బిలి రాము, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు పంపిణీ




విద్యామిత్ర కిట్లు అందచేస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గురువారం విద్యాసంస్థల్లోని విద్యార్థులకు విద్యామిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక మోడల్ స్కూల్‌లో కళాశాల చైర్మన్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కిట్లను అందచేశారు. 2279 రూపాయల విలువైన కిట్టులో యూనిఫారం, బెల్టు, నోట్ బుక్స్, వర్క్‌బుక్, బూట్లు, డిక్షనరీలతో కూడిన వాటిని విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉష, 9వవార్డు ఇంచార్జ్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘాయుష్మాన్ భవ అంటూ బాలకృష్ణచౌదరికి ఆశీస్సులు

**- టిడిపి కార్యాలయంలో ఘనంగా కన్వీనర్ బాలకృష్ణచౌదరి బర్త్‌డే వేడుకలు**



చౌదరి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కూటమి నేతలు

గోరంట్ల, జూన్ 12 ప్రభాతవార్త

గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా బర్త్‌డే వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను పార్టీ కార్యాలయంలో మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, నిమ్మల శ్రీధర్, ఉత్తమరెడ్డి, సుబ్బారెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, మేకల జయరాం, గిరిధర్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, బెల్లాలచెరువు చంద్ర, గుమ్మయ్యగారిపల్లి హరి, వృషభ దేవుడు, ఆగిసం నాగరాజు, పాలసముద్రం మనోహర, అజంతుల్లా తదితరుల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పలువురికి పంచిపెడుతూ బాలకృష్ణచౌదరికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రామచంద్ర, మహేంద్ర, బండ మహేష్, మల్లాపల్లి పెయ్యాల వెంకటరెడ్డి, వాల్మీకి సోమశేఖర్, నాగమణి, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, డీలర్ రమేష్, రోహిత్, మల్లేష్, జనసేన నాయకులు వెంకటేష్, జిల్లా కార్యదర్శి సురేష్, కన్నారెడ్డి, బొబ్బిలి రాము, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 12-06-2025 PM 11:01 Page 1



## భారీ వర్షాలకు ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా అప్రమత్తం చేయండి

**- వీఆర్‌వోలతో సమావేశంలో ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ**



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ

**ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త**

భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని వీఆర్‌వోతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. భారీ వర్షాలకు ఎక్కడైనా చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు తెగిపోయే అవకాశాలు ఉంటే ముందే గమనించి కార్యాలయానికి ముందే సమాచారం అందించి అటువైపుగా ప్రజలెవ్వరూ వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలు పడే సమయంలో చెట్ల కిందకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని చెట్లపై పిడుగులు పడే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో ప్రయాణించ కుండా జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామక్రిష్ణ, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాసం

**- ఐసీడీఎస్ సీడీపీవో ఆధ్వర్యంలో పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే**

**ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త**



అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో జరిగిన సరస్వతి పూజా కార్యక్రమం



ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సరస్వతి పూజ అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. పట్టణంలోని ఒక అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్. శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఐదు సంవత్సరా లు పూర్తి అయిన పిల్లలకు గ్రాడ్యుయే షన్ డే నిర్వహించా రు. ఈ సందర్భంగా సీడీపీవో డా॥బి.ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులు పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలని పరిశుభ్రత, పిల్లల ఎత్తు, బరువు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు విజయకుమారి, ఉపాధ్యాయురాలు నిర్మల, అంగన్‌వాడీ వర్కర్లు యశోద, వరలక్ష్మి, చెన్నమ్మ, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గార్మెంట్స్ కార్మికులను తరలిస్తున్న ఆటో బోల్తా

**- ముగ్గురికి తీవ్ర గాయాలు మరో ఏడు మందికి స్వల్ప గాయాలు**

**- తప్పిన పెను ప్రమాదం- మంత్రి సవితమ్మ ఆదేశాలతో నిమ్మల శ్రీధర్ ఒక్కొక్కరికి రూ, - 5 వేల చొప్పున సాయం- గాయపడ్డ వారికి తెలుగు తమ్ముళ్ల అండ పరామర్శ**



గాయపడ్డ క్షతగాత్రులు.



గాయపడ్డ వారికి ఆర్థిక సాయం అందజేస్తున్న నిమ్మల శ్రీధర్.

**గోరంట్ల జూన్ 12 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణ సమీపంలోని గోరంట్ల కదిరి ప్రధాన రహదారి ఎముకుల గుట్లపల్లి క్రాస్ గురువారం సాయంత్రం జరిగిన ఆటో బోల్తా ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా మరో ఏడు మందికిపైగా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాణంలో వానవోలు పంచాయతీలోని ఉగ్రంపల్లి గ్రామానికి చెందిన రాజప్ప భార్య నిర్మల, అదే గ్రామానికి చెందిన అంజనప్ప భార్య లక్ష్మీదేవమ్మ, పెట్ల గుంటపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ భార్య హేమలత లు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకెళితే గోరంట్ల పట్టణ సమీపంలోని నిషా గార్మెంట్స్ లో టైలరింగ్ కార్మికులుగా పనిచేస్తున్న మహిళలు రోజువారి విధి నిర్వహణలో భాగంగా నెలవారీ అద్దె కు వానవోలు గ్రామానికి చెందిన రంగనాథం అనే వెతికి చెందిన ఆటోలో గురువారం పని ముగించుకొని స్వగ్రామానికి వెళుతున్న సందర్భంలో సంఘటన స్థలం వద్ద మలుపు తిరుగుతున్న సందర్భంలో ఒకసారిగా ఆటో బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మంత్రి ఆదేశాలతో గాయపడ్డ వారికి నిమ్మల శ్రీధర్ ఆర్థిక సాయం.... ఆటో ప్రమాదంలో తీవ్రంగా ముగ్గురు మహిళలకు రాష్ట్రమంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మండల టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ ఒక్కొక్కరికి రూ, 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. గాయపడ్డ వారికి సహాయంగా నిలిచిన తెలుగు తమ్ముళ్లు... ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచు నరేష్, గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు రవి నాయక్ తదితరులు పరామర్శించి మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో చర్చించారు.ప్రమాద సమయంలో ఆటోలో పదిమందికి పైగా మహిళలు ఉన్నట్లు తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులను హుటాహుటిన గోరంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు.

## ఏడాదిపాలన సంబరాలు



పాలాభిషేకం చేస్తున్న తెలుగుదేశం పార్టీ మండల నాయకులు

**బెలుగుప్ప, జూన్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఫ్లెక్సీ చిత్రపటానికి మండల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు సంబరాలు కూడా నిర్వహించారు. గురువారం తల్లికివందనం అనేపథకం ప్రారంభించారని, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బులు జమా అవుతాయని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో పింఛన్ పెంపు, మూడు సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు తీరుస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దిశలో నడుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపిపి పెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప, రాధాకృష్ణ, రామ్మోహన్ చౌదరి, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహ్యి అక్షరాభ్యాసం

**అగళి, జూన్ 12 ప్రభాతవార్త**



అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం



రామనపల్లిలో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ చిన్నారులకు, కొత్తగా చేరిన వారికి సామూహ్యి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. పి.బ్యాడిగెర పంచాయితీలో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, సావిత్రమ్మ, రామనపల్లి కసాపురంలో శివమ్మ, అమ్మాదమ్మ తదితరులు సామూహిక అక్షరాభ్యాసాన్ని చిన్నారులకు నిర్వహించారు. ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలకు, రెండో తరగతులలో చేరే పిల్లలను గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయితీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వారికి నివాళి అర్పించిన ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి

**బ్రహ్మసముద్రం జూన్ 12. ప్రభాతవార్త**



నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కన్నెపల్లి పంచాయతీ గొండిపల్లి గ్రామము నందు అనారోగ్యం కారణంగా మృతి చెందిన బోయ కృష్ణ మూర్తి. (65) బోయ శివకుమార్ (26.) మృతి చెందిన విషయం తెలిసిన ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి వైసిపి మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ మృతి చెందిన వారింటివద్దకెళ్లి మృతులకు పూల మాల వేసి నివాళులర్పించారు ఆనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియ చేస్తూ వై ఎస్ఆర్ పార్టీ మీకు అన్నివిధాల చేదోడుగా ఉంటుందని కుటుంబసభ్యులకు భరోసా తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి. వైఎస్ ఎంపిపి భర్త బాధపల్లప్ప సర్పంచ్ భర్త మల్లేసి పిల్లలపల్లి సర్పంచ్ గోవిందప్ప జనార్ధన గజేంద్ర తదితరులు పాల్గొన్నారు

## కోనాపురంలో విద్యామిత్ర కిట్, విత్తన వేరుశనగ పంపిణీ



విద్యార్థులకు విద్యా కిట్లను అందిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం జూన్ 12 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండల కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ మల్లెల వనిత మల్లి హాజరై విద్యార్థులకు"విద్యార్థి మిత్ర కిట్‌ఖి లు పంపిణీ చేశారు. ఏపీలో ప్రభుత్వ స్కూళ్లు పునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే స్టూడెంట్లకు ఖివిద్యార్థి మిత్ర కిట్‌ఖిలు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవడానికి కొన్ని సూచనలు చేశారు. లక్ష్యం పెట్టుకోండి,క్రమబద్ధంగా చదవండి,ప్రతి అంశంపై అవగాహన పెంచుకోండి,ప్రశ్నలు అడగండి,పరీక్షలకు సిద్ధంగా ఉండండి,సమయ నిర్వహణ, ఆరోగ్యకరమైన జీవనశైలి అంశాలు ఉండాలన్నారు. యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లో ఉంటాయన్నారు. ఒక్కో కిట్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోందనీ తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరై బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని, టీచర్లకు, తల్లిదండ్రులకి, ప్రభుత్వ స్కూల్స్ కి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు, అనంతరం ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో విత్తన వేరుశనగ కాయలు అగ్రికల్చర్ అసిస్టెంట్ ముజాహిద్ తో కలిసి తెదేపా నాయకులు కార్యకర్తలు రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున కమిటీ చైర్మన్ సోమశేఖర్ కమిటీ సభ్యులు నాయకులు ఓబులేష్, నల్లమల్ల, తిప్పేస్వామి నరసింహులు కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గొల్లహట్టిలోకి ప్రవహించిన మురికి నీరు ,వర్షపు నీరు

**పరిశీలించిన సర్పంచ్, ఈఓఆర్‌డి**

**అమరాపురం జూన్ 12 ప్రభాతవార్త**



సమస్యను పరిశీలిస్తున్న దృశ్యం



గొల్ల హట్టిలో మురికి నీరు

మండల కేంద్రమైన అమరాపురం నందు పాత గ్రామపంచాయతీ కార్యాలయం ముందు భాగంలో మురికి నీటి కాలువ మూసుకొని పోవడం ద్వారా గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి గొల్ల హట్టిలో ఇండ్లలోకి వర్షపు నీరు ప్రవహించాయి. ఈ సందర్భంగా సమస్యను మహిళలు స్థానిక సర్పంచ్ వాగేష్ కు, ఈఓఆర్డి సుధాకర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రాంతాన్నిపరిశీలించిన సర్పంచ్ మరియు ఈఓఆర్డి లు తక్షణం మురికి నీరు మరియు వర్షపు నీరు తాత్కాలికంగా బయలు ప్రాంతానికి వెళ్లే విధంగా జెసిబి ద్వారా చెదను చేయించినారు. ముఖ్యంగా ఇక్కడి నుండి ఇరిగేషన్ కాలువ ద్వారా కూడా నీరు సక్రమంగా వెళ్లలేని కారణంగా ఇబ్బందులు తలెత్తినట్లు, తక్షణం ఇరిగేషన్ ఏఈ భార్గవ్ కు చరవాణి ద్వారా సర్పంచ్ సమాచారం అందించినారు. త్వరలో ఈ సమస్య పరిష్కారానికి ఇరిగేషన్ మరియు గ్రామపంచాయతీ ద్వారా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా పార్లమెంట్ తెలుగువత ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**అమరాపురం జూన్ 12 ప్రభాతవార్త**



జన్మదిన వేడుకల దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ ఎం.శివకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహం ఆవరణం నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ గణేష్ ,మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, కె.ఎన్.ఎం. సురేష్ యాదవ్, శివ రుద్రప్ప, బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ,టిడిపి యువ నాయకుడు కరిదాసరనహట్టి కాంతరాజు, తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి కేఎన్ఎం శివకుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడికి శాలువాతో పాటు పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం నందు స్థానిక టిడిపి నాయకులు డీలర్ తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు, చెన్నప్ప, గుజ్జారప్ప, రవిప్రకాష్ ,చిక్కన్న, పేలుబండ రామన్న ,మంజునాథ్, లలిత్, ఈరలింగప్ప, జై భీమ్ రఘు, రాజన్న, హులిరాజ్, కృష్ణప్ప,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని బిసి కాలనీలో వున్న అంగన్‌వాడి కేంద్రంలో గురువారం చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ నాగమ్మ చిన్నారులతో అక్షరాభ్యాసంనచేయించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన

**గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి రైల్వే ఆసుపత్రి ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టం పట్ల వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్, రైల్వే ఆసుపత్రి వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లింగ వివక్షత, బాల్య వివాహాల నిరోధక చట్టం, గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నివారణ చట్టాలపై (పిసిపిఎన్‌డిటి యాక్ట్) యుక్త వయసు పిల్లలు గర్భం ధరించడం నివారణపై అవగాహన కార్యక్రమం, వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఆడ అయిన మగ అయిన సమానమని లింగ వివక్షత రూపుమాపుదాం, బాల్యవివాహాలు నిరోధిస్తాం అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, హెచ్‌ఈఓ ఆసుపత్రి నర్సింగ్ స్టాఫ్ యూన్సీ రాణి, హరిశంకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

## బూచే పల్లిలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు

**సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తోంది ప్రోగ్రాం**

**గోరంట్ల జూన్ 12 ప్రభాతవార్త**

అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలం, మండలపల్లి సెక్టార్ బూచేపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 3 సంవత్సరాలు నిండిన పిల్లలను వారి తల్లులను అంగన్వాడి సెంటర్ కు ఆహ్వానించి,సెంటర్ నందు సరస్వతి పూజ కార్యక్రమం మరియు పిల్లలందరికీ అక్షరాభ్యాసం నిర్వహించడమైనది. అంగన్వాడి పిలుస్తోంది ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామం లో ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లీలావతమ్మ,అరుణ,భాగ్యమ్మ, సాలెమ్మ, తల్లులు,పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా కూటమి ప్రభుత్వం ప్రథమ వార్షికోత్సవం

**గుడిబండలో కేకు కట్ చేసిన కూటమి శ్రేణులు.**

**గుడిబండ జూన్ 12 ప్రభాతవార్త**



సంబరాలు జరుపుకుంటున్న తెదేపా నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో తెదేపా నాయకులు ప్రథమ వార్షికోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ లో భాగంగా పింఛన్ల పెంపు, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, అన్న క్యాంటీన్, గోకులం షెడ్ల నిర్మాణం మొదలైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోతోందని అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని చురగుంటామని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలందరికీ అందే విధంగా కూటమి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయడానికి ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మదినకుటప్ప,జిల్లా ఎస్సీ అధ్యక్షుడు మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జిలు లక్ష్మీనరసప్ప, భీమరాజు, సర్పంచ్ నారాయణప్ప, మాజీ ఎంపిటిసి లు క్రిష్టప్ప, భోజరాజు, రాజేంద్ర, వెంకటేష్ బాదిపల్లెప్ప,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం, బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్

**తాడిమర్రి జూన్12 (ప్రభాతవార్త)**



రైతులకు వేరుశనగ కాయలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

రైతుల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ జనసేన మండల కన్వీనర్ ఎర్రమల మోహన్ గౌడ్ లు తెలిపారు. గురువారం మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఖరీఫ్ విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సకాలంలో నాణ్యమైన విత్తనాలను ఎరువులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ ఎ గౌతమి బిజెపి నాయకులు చంద్రమోహన్ ఆరువేటి సదాశివుడు తదితరులు ఓటమి నాయకులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రాయదుర్గం జూన్ 12 ప్రభాతవార్త**





గురువారం పట్టణంలోని సమైక్యాంధ్ర భవన్ లో జన విజ్ఞానాధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పట్టణంలోని యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు శిబిరాన్ని మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు గుంతి మురళీధర్ ప్రారంభించారు మానవ హక్కుల నాయకులు భాష జన విజ్ఞాన వేదిక అనంతపురం నగర కమిటీ నాయకులు తిరుపాల్ పాల్గొన్నారు తెలుగుదేశం యువ నాయకుడు కాలువ భరత్ పాల్గొని నిర్వాహకులకు మిమంటూ లు అందించారు ఈ కార్యక్రమంలో జెవివి రాయదుర్గం అధ్యక్షులు వీరన్న డాక్టర్ శ్రీరామ్ రెడ్డి జగదీష్ గౌరవాధ్యక్షులు ఆయూబ్ కాన్ గుమ్మగడ్డ అధ్యక్షులు మ్నాతేష్ బ్రహ్మ సముద్రం మండల జీవి అధ్యక్షులుఅధ్యక్షులు చనమల్లప్ప సిద్ధిష్ హరికృష్ణ మురళి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి

**-లేపాక్షిలో నాయకుల సంబరాలు**

**లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తయిన సందర్భంగా మండల కేంద్రమైన లేపాక్షిలో ఎన్డీఏ కూటమి నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలంలో అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగానే గురువారం తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. 4 వేల కోట్లకు పైబడి విద్యార్థుల ఫీజులు తల్లుల ఖాతాల్లో జమచేయడం జరుగుతోందన్నారు. ద్వితీయ వార్షికోత్సవం నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకులు జయప్ప, ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, రామాంజినమ్మ, సిరివారం కిష్టప్ప, మారుతిప్రసాద్, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, గోవిందు, డిష్ మంజు, బయనపల్లి రవి, ఎన్‌బికె మూర్తి, సిరివారం అనిల్, జనసేన నాయకులు బాలాజీ, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహామూర్తి, బద్రి, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



సంబరాల్లో పాల్గొన్న కూటమి నాయకులు

